| Roll No. | | | | | | | | | | | | Serial No. of Q. C. A. B. |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|

ಒಟ್ಟು ಪ್ರಶ್ನೆಗಳ ಸಂಖ್ಯೆ : 56 ] [ ಒಟ್ಟು ಮುದ್ರಿತ ಪುಟಗಳ ಸಂಖ್ಯೆ : 24

Total No. of Questions : 56 ] [ Total No. of Printed Pages : 24

**ಸಂಕೇತ ಸಂಖ್ಯೆ : 85-L** **ವಿಷಯ : ಸಮಾಜ ವಿಜ್ಞಾನ**

**Code No. : 85-L** **Subject : SOCIAL SCIENCE**

( ತೆಲುಗು ಭಾಷಾಂತರ )

( Telugu Version )

ದಿನಾಂಕ : 24. 06. 2013 ] [ Date : 24. 06. 2013

ಸಮಯ : ಬೆಳಿಗ್ಗೆ 9-30 ರಿಂದ ಮಧ್ಯಾಹ್ನ 12-45 ರವರೆಗೆ ] [ Time : 9-30 A.M. to 12-45 P.M.

ಪರಮಾವಧಿ ಅಂಕಗಳು : 100 ] [ Max. Marks : 100

**FOR OFFICE USE ONLY**

| Q. No. | Marks | Q. No. | Marks | Q. No. | Marks | Q. No. | Marks | Q. No. | Marks |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 1. | | 13. | | 25. | | 37. | | 49. | |
| 2. | | 14. | | 26. | | 38. | | 50. | |
| 3. | | 15. | | 27. | | 39. | | 51. | |
| 4. | | 16. | | 28. | | 40. | | 52. | |
| 5. | | 17. | | 29. | | 41. | | 53. | |
| 6. | | 18. | | 30. | | 42. | | 54. | |
| 7. | | 19. | | 31. | | 43. | | 55. | |
| 8. | | 20. | | 32. | | 44. | | 56. | |
| 9. | | 21. | | 33. | | 45. | | × | |
| 10. | | 22. | | 34. | | 46. | | × | |
| 11. | | 23. | | 35. | | 47. | | × | |
| 12. | | 24. | | 36. | | 48. | | × | |
| | | | | | | | | ***Total Marks*** | |

| Total Marks in words | | Grand Total | |
|---|---|---|---|

| | | | |
|---|---|---|---|
| 1. ✓ | | | |
| 2. ✓ | | ✓ | ✓ |
| *Signature of Evaluators* | *Registration No.* | *Signature of the Deputy Chief* | *Signature of the Room Invigilator* |

సామాన్య గమనికలు :

i) ఈ ప్రశ్నోత్తర పుస్తకములో వస్తునిష్ఠ మరియు విషయనిష్ఠ మాదిరి గల మొత్తము 56 ప్రశ్నలున్నవి.

ii) ప్రతియొక్క వస్తునిష్ఠ మాదిరి ప్రశ్నకు జవాబులను వ్రాయుటకు స్థలముల నివ్వబడినది. సరియైన జవాబును ఎన్నుకొని ఇచ్చిన స్థలములో క్రమాక్షరము తోడ పూర్ణ జవాబులను వ్రాయవలెను.

iii) విషయనిష్ఠ మాదిరి ప్రశ్నల జవాబులకు తగినంత ఖాళీ స్థలముల నివ్వబడినది. జవాబులను తగిన స్థళములలోనే వ్రాయవలెను.

iv) వస్తునిష్ఠ మాదిరి మరియు విషయనిష్ఠ మాదిరి ప్రశ్నలకు ఇచ్చిన సూచనలను అనుసరించవలెను.

v) విద్యార్థులు పెన్సిల్ నుండి జవాబులను వ్రాయరాదు. పెన్సిల్ నుండి వ్రాసిన జవాబులను మూల్యాంకనమునకు పరిగణించబడదు. ( గ్రాఫులు, రేఖాపటములు మరియు భూపటములను వదలి ).

vi) బహు-ఎన్నిక, ఖాళీ స్థలములను భరించునది, జతపరచు ప్రశ్నల విషయములో తుడిచి వ్రాయునది/దిద్ది వ్రాయునది/గుర్తుపెట్టునది చేసినచో మూల్యాంకనమునకు అనర్హమగును.

vii) ప్రశ్న పత్రికను చదువుట కోసం 15 నిమిషాల కాలావకాశములను ఇవ్వబడినది.

I. ఈ క్రింది ప్రశ్నలకు లేదా అసంపూర్ణ కథనములకు నాల్గేసి పర్యాయ జవాబులను ఇవ్వబడినది. వాటిలో అతి సూక్తమైన పూర్ణ జవాబును ఎన్నుకొని, జవాబుకు ఇచ్చిన స్థలములోనే క్రమాక్షరము తోడ పూర్ణ జవాబును వ్రాయుము : $15 \times 1 = 15$

1. 1761 లో కౌంట్ డి లాల్లి ఆంగ్లేయులకు లొంగిపోయిన స్థలం

(A) మద్రాసు

(B) పాండిచేరి

(C) బొంబాయి

(D) కల్కత్తా

జవాబు : ________________________________

2. భారతదేశంలో ప్రప్రథమ బాలికల ఉన్నతపాఠశాల ప్రారంభించిన వారు

(A) జస్టిస్ రాణడె

(B) డా॥ ఆత్మారాం పాండురంగ

(C) జ్యోతిబా పులె

(D) ధండో కేశవ్ కార్వె

*జవాబు :* ______________________________

3. కింది వాటిలో ఏది శ్రీ విశ్వేశ్వరయ్యగారి సాధన కాదు ?

(A) భద్రావతిలో ఇనుప పనులు

(B) హెబ్బాళ్‌లో వ్యవసాయ కాలేజ్

(C) బెంగళూరులో ప్రభుత్వ సబ్బుల కర్మాగారం

(D) భద్రావతిలో కాగితం మరియు సిమెంటు కర్మాగారం

*జవాబు :* ______________________________

4. మైసూరు ప్రభుత్వానికి మొట్టమొదటి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన వారెవరు ?

(A) K.T. భాష్యం

(B) K.C. రెడ్డి

(C) T. సిద్దలింగయ్య

(D) ఆర్కాట్ రామస్వామి ముదలియార్

*జవాబు :* ______________________________

5. కింది వారిలో ఎవరు ఆలీనోద్యమానికి నాయకుడు

(A) పండిట్ నెహ్రూ

(B) మావో త్సె-టుంగ్

(C) ఫ్రాంక్లిన్ డి రూస్‌వెల్ట్

(D) స్టాలిన్

జవాబు : ________________________________

6. రష్యాలో క్యారిస్ట్ ( Czarist ) కాలం అంతమునకు కారణం

(A) ఈ కాలం కౄరం మరియు రెప్రెసివ్

(B) జపాన్‌చే రష్యా ఓటమి

(C) రైతులను భూస్వాములు దోపిడీచేయడం

(D) కమ్యూనిస్టులు తిరుగుబాటు వర్గాలను ఏర్పాటు చేసారు

జవాబు : ________________________________

7. కింది ఏ సవరణ ద్వారా విద్యను ప్రాథమిక హక్కుగా పరిగణించబడినది

(A) 42 వ

(B) 93 వ

(C) 73 వ

(D) 74 వ

జవాబు : ________________________________

8. లిమిటెడ్ టెస్టు బ్యాన్ ట్రీటి, అను ఒప్పందం కింది ఏదేశాల మధ్య జరిగింది

(A) అమెరిక, రష్యా మరియు ఇంగ్లండు

(B) అమెరిక, రష్యా మరియు ఇటలి

(C) అమెరిక, రష్యా మరియు జర్మని

(D) అమెరిక, రష్యా మరియు జపాన్

జవాబు : ____________________

9. సౌరాష్ట్ర యొక్క గీర్ అరణ్యాలు కింది ఏ ప్రాణి స్వాభావిక వాస స్థలం

(A) ఇబెక్స్

(B) పులి

(C) పాండ

(D) సింహం

జవాబు : ____________________

10. విశ్వ ఆరోగ్య సంస్థ యొక్క అద్భుత సాధన

(A) ప్లేగు నివారణ

(B) మలేరియా నివారణ

(C) కలరా నివారణా

(D) మశూచి నివారణ

జవాబు : ____________________

11. కింది ఏ ఖనిజ ఉత్పత్తిలో భారతదేశం ఏకస్వామ్యం కల్గివుంది ?

(A) రాగి

(B) మైకా

(C) బంగారం

(D) బాక్సైట్

జవాబు : ____________________

12. అమృతసర్‌లోగల అంతర్జాతీయ విమానాశ్రమం

(A) రాజ్‌సంసి విమానాశ్రయం

(B) సుభాష్ చంద్ర బోస్ విమానాశ్రమం

(C) ఛత్రపతి శివాజి విమానాశ్రమం

(D) ఇంధిరా గాంధి విమానాశ్రమం

జవాబు : ____________________

13. కల్కత్తా ఈ విధంగా ప్రసిద్ధి

(A) కాటనోపాలిస్

(B) జావా ఆఫ్ ఇండియా

(C) టీ పోర్ట్ ఆఫ్ ఇండియా

(D) మాంచెస్టర్ ఆఫ్ ఇండియా

జవాబు : ____________________

14. కింది జతలలో పొందిక లేని జత

(A) కుమారి — కర్నాటక

(B) ఝుం — అస్సాం

(C) పొడు — మద్రాస్

(D) పొనమ — కేరళ

జవాబు : ______________________

15. జాతీయ చిన్న తరహా పరిశ్రమల కార్పోరేషన్ స్థాపన యొక్క ప్రముఖ ఉద్దేశం

(A) సంస్థాగత సహాయం

(B) ఆర్థిక సహాయం

(C) సాంకేతిక సహకారం

(D) రిసర్చి మరియు తర్ఫీదు సహకారం

జవాబు : ______________________

II. 16. ఈ క్రిందనిచ్చిన **A** పట్టికలోని అంశములను **B** పట్టిక అంశములతో జతపరచుము : 5 × 1 = 5

| ***A* పట్టిక** | | ***B* పట్టిక** | |
|---|---|---|---|
| a) | భారతదేశ ప్రథమ గవర్నరు జనరల్ | i) | N.S. హర్డికర్ |
| b) | మొదటి న్యాయశాఖ మంత్రి | ii) | T.B. కున్హా |
| c) | హిందుస్థాన్ సేవాదళ్ | iii) | T.B. మెకాలె |
| d) | భారతదేశ రాజ్యాంగ చిత్తుప్రతి రచనా కమిటికి అధ్యక్షులు | iv) | పురుషోత్తం కాకోడ్కర్ |
| e) | గోవా లిబరేషన్ పితామహుడు | v) | వారెన్ హేస్టింగ్స్ |
| | | vi) | C. రాజగోపాలాచారి |
| | | vii) | B.R. అంబేడ్కర్ |
| | | viii) | డా ॥ రాజేంద్ర ప్రసాద్ |

జవాబులు : a) ______________________

b) ______________________

c) ______________________

d) ______________________

e) ______________________

III. ఈ క్రింది ఖాళీ స్థలములను సూక్తమైన పదములతో భర్తీచేయుము : 5 × 1 = 5

17. ది డిపార్ట్‌మెంట్ ఆఫ్ పబ్లిక్ ఇన్స్ట్రక్షన్ (విద్యా ఇలాఖ)ను .......................................... గారి సలహామేరకు స్థాపిచడమైనది.

18. మైసూరు రెప్రజెంటేటివ్ అసెంబ్లి స్థాపించినవారు ..................................................

19. భారత ప్రభుత్వం ........................................................... సంవత్సరంలో జాతీయ విద్యా విధానాన్ని ప్రకటించింది.

20. ఒక దేశం నుండి సరకులు కొనుగోలు చేసి మరొక దేశానికి అమ్మే విధానాన్ని ..................... ..................................................................................................... అంటారు.

21. పంపాసాగర్ రిసర్వాయర్‌ను .................................................. నదిపై నిర్మించబడింది.

IV. ఈ క్రింది ప్రశ్నలకు ఒక్కొక్క వాక్యములో జవాబు వ్రాయుము : $9 \times 1 = 9$

22. భారత దేశంలో డచ్చివారు వ్యాపారం ఎందువల్ల మానేశారు ?

23. రైతువారి విధానాన్ని ఎవరు ప్రవేశపెట్టారు ?

24. కర్ణాటకలో ఏ వార్తాపత్రికలు జాతీయ భావాలను వ్యాపకంగా ప్రచారంచేశాయి ?

25. భారతదేశం నేడు ఎదుర్కొంటున్న ఏవేని రెండు అసాంఘీక ఆచారాలు ఏవి ?

26. ఐక్యరాజ్య సమితి ( UNO ) ప్రస్తుత ప్రధాన కార్యదర్శి ( సెక్రటరి జనరల్ ) ఎవరు ?

27. సార్క్ ( SAARC ) రెండవ సమ్మేళనం ఎక్కడ జరిగింది ?

28. భూమార్గాలనెందుకు సర్వకాల మార్గాలని అంటారు ?

29. భారత దేశంలో పొగాకును ఎవరు ప్రవేశపెట్టారు ?

30. ఎల్లప్పుడూ భారతదేశ ప్రణాళికా సంఘం అధ్యక్షులుగా ఎవరు ఉంటారు ?

V. ఈ క్రింది ప్రశ్నలకు ప్రతియొక్కటికి *రెండు* వాక్యములలో జవాబు వ్రాయుము : $16 \times 2 = 32$

31. ''చిక్కదేవరాజ ఒడెయర్ కళళు మరియు సాహిత్య సంవర్ధకుడు'' ఈ నిర్వచనాన్ని సమర్థించుకోండి.

32. క్రిష్ణదేవరాజ ఒడెయర్ IV గారి కాలంలో మైసూరు ఒక 'ఉత్తమ మాదిరి సంస్థానంగా' వృద్ధిచెందింది. వివరించండి.

33. ఇంగ్లండులో పారిశ్రామిక విప్లవం తరువాత, భారతదేశ పరిశ్రమలు అవనతి చెందాయి ఎందువల్ల ? కారణాలు తెల్పండి.

34. భారతదేశ చరిత్రలో 19వ శతాబ్దం పునరుజ్జీవన కాలంగా పేరుగాంచింది. ఎందువల్ల ?

35. జమ్ము మరియు కాశ్మీరు యొక్క ఏవేని నాలుగు సమస్యలు వివరించండి.

36. మొదటి ప్రపంచ సంగ్రామానికి కారణాలు తెల్పండి.

37. భారత ప్రభుత్వం పిల్లల అభ్యున్నతికై స్థాపించిన సంస్థలు ఏవి ?

38. ఐక్య రాజ్య సమితి ( UNO ) యొక్క ఏ అంగసంస్థ దాని 'డిఫెన్స్ ఫోర్స్'గా గుర్తించబడింది ? దాని కార్యములేమిటి ?

39. రెండవ ప్రపంచ సంగ్రామంలో అమెరికా పాత్రను టూకీగా తెల్పండి.

40. 'వర్ణవిభేద నీతి' అంటె ఏమిటి ? దక్షిణ ఆఫ్రికాలో అది ఎలా అంతమొందింది ?

41. ఉత్తర బారత మైదానాల నెందుకు 'భారత దేశపు గుండె' అని అంటారు ?

42. భారతదేశ స్వాభావిక సంపద వర్గీకరణను ( విభాగాలను ) ఏవేని నాలుగింటిని తెల్పండి.

43. బహుళార్థక నదీలోయ ప్రణాళికల ప్రముఖ ధ్యేయాలేమిటి ?

44. చేనేత ( కుటీర ) పరిశ్రమలు మరియు చిన్నతరహా పరిశ్రమల మధ్యగల తేడాలు ఏమిటి ?

45. సౌరశక్తి ఏ విధంగా ఉపయోగకరం ?

46. ఒక దేశ ఆర్థిక ప్రగతిలో ఆదేశ ప్రణాళికా సంఘం పాత్ర చాలా మహాత్తరమైనది. ఎలా ?

VI. ఈ క్రింది ప్రతియొక్క ప్రశ్నకు ఆరు వాక్యములలో జవాబు వ్రాయుము : 6 × 3 = 18

47. బాక్సారు యుద్ధానికి కారణాలు మరియు ఫలితాలు తెల్పండి.

48. 1857 తిరుగుబాటుకు పాలనా విధానాలు ఏవిధంగా కారణమయ్యాయి ?

49. పేదరిక నిర్మూలకు ప్రభుత్వం చేపట్టిన అనేక చర్యలను వివరించండి.

50. భారతదేశ వ్యవసాయ కాలాలకు భారతదేశ సహజ కాలాలు ఏవిధంగా భిన్నంగావున్నాయి ?

51. పరిశ్రమల అభివృద్ధివల్ల నేడుమనం ఎదుర్కొంటున్న సమస్యలేవి ?

52. భారతదేశ విదేశాంగ వాణిజ్యం యొక్క ప్రముఖ గుణలక్షణాలు తెల్పండి.

VII. ఈ క్రింది ప్రతియొక్క ప్రశ్నకు పది వాక్యములలో జవాబు వ్రాయుము : 3 × 4 = 12

53. క్విట్ ఇండియా ఉద్యమం మరియు శాసనోల్లంఘన ఉద్యమంలో మహాత్మ గాంధీజీగారి పాత్ర వివరించండి.

54. అమెరికాతో పోల్చుకుంటె, భారతదేశానికి రష్యాతో ఉత్తమ బాంధవ్యాలు కల్గివుంది. వివరించండి.

55. రెగ్యులేటెడ్ మార్కెట్ యొక్క నిర్మాణం మరియు కార్యాలను వివరించండి.

VIII. 56. భారతదేశ భూపటమును గీచి, దానిలో క్రిందనిచ్చిన వాటిని గుర్తించుము : 1 + 3 = 4

a) కర్కాటక రేఖ

b) విశాఖపట్టణం

c) చంబల్ నదీ ప్రాజెక్ట్

సూచన : అంధ విద్యార్థులకు మాత్రమే : పర్యాయ ప్రశ్న : ( ప్రశ్న సంఖ్య **56**కి బదులుగా.)

అడవుల ప్రాముఖ్యతను తెల్పండి. 4